క్లుప్తంగా

దత్తాత్రేయస్వామికి విశేష పూజలు

శ్రీశైలంటెంపుల్ : లోకకల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేషపూజలను నిర్వహించింది. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాధి, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు.

నీరు ప్రతి జీవికి అవసరం

నందికొట్కూరు: నీరు ప్రతి జీవికి ఎంతో అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు షాలుసాహెబ్ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు ను ప్రతి ఒక్కరూ నిలువ చేసుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, కలుషితం చేయకూడదని సూచించారు. అధిక పోషక విలువ గల పౌష్టికాహారం, సమతుల్య ఆహారాన్ని మోనూలో చేర్చుకోవాలన్నారు. మొక్కల ను నాటి పర్యావరణాన్ని కాపాడాలని చెప్పా రు. కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర భూ రీసర్వేను పకడ్బందీగా చేపట్టండి



సమగ్రభూ సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న తహసీల్దార్ పుల్లయ్యయాదవ్

జూపాడుబంగ్లా: సమగ్ర భూ రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ పుల్లయ్యయాదవ్ సూచించారు. గురువారం మండలంలోని తర్తూరు గ్రామంలో జరుగుతున్న సమగ్ర భూసర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన సర్వే సిబ్బందితో మాట్లాడుతూ రెండు, మూడురోజులు ముందుగానే రైతులకు నోటీసుల జారీచేసి, వారి రికార్డులను పరిశీలించిన అనంతరం వారి సమక్షంలోనే భూములను సర్వేచేయాలని సూచించారు. రెండో విడతగా మండలంలోని ఘణపురం, తర్తూరు, తంగడంచ గ్రామాల్లో సమగ్ర భూ రీసర్వే కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో మొదటి దశగా గ్రౌండ్‌ట్రూతింగ్ ప్రక్రియ ముగింపు దశలో ఉందన్నారు.

38 పాఠశాలలకు వంట సామగ్రి

జూపాడుబంగ్లా: విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు చేసి, నాడు–నేడు కింద పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించిన సీఎం నేడు పాఠశాలలకు అవసరమైన వస్తువులను మంజూరు చేస్తున్నారు. అందులో భాగంగా మండలంలోని 38 ప్రభుత్వ పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు రూ.30వేల విలువైన వంట సామగ్రిని మంజూరు చేసినట్లు ఎంఈఓ–1 చిన్నమద్దిలేటి తెలిపారు. మండల విద్యాశాఖ కార్యాలయానికి మంజూరైన వంటసామగ్రిని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేసినట్లు వెల్లడించారు.

దూదేకుల, నూర్‌బాషాలను బీసీ–ఈలో చేర్చాలి



మాట్లాడుతున్న దూదేకుల హక్కుల పోరాట సమితి నాయకులు ఖాజావలి

నందికొట్కూరు: దూదేకుల, నూర్‌బాషాలను బీసీ–ఈలో చేర్చాలని దూదేకుల హక్కులమ పోరాట సమితి నాయకులు ఖాజావలి కోరారు.గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలో 50 ఏళ్ల క్రితం దూదేకులను బీసీ–బీ చేర్చి నా ఎలాంటి మార్పు రాలేదన్నారు. అధికార పార్టీ దూదేకులను గుర్తించి బీసీ–ఈలో చేర్చడం వల్ల అనేక ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని చెప్పారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు హుసేన్‌సాహెబ్, చాంద్‌బాషా, ముర్తుజావలి, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో శిక్షణ శిబిరం పరిశీలన

పగిడ్యాల: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఖోఖో శిక్షణా శిబిరాన్ని గురువారం అసిస్టెంటు ఆడిట్ ఆఫీసర్ బాలగోవిందు పరిశీలించారు. పగిడ్యాల గ్రామానికి చెందిన ఈయన ఇటీవల గ్రూప్–1 లో మంచి ర్యాంకు సాధించి స్టేట్ అసిస్టెంటు ఆడిట్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. తాను చదివిన పాఠశాలలో రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడా క్యాంపు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఆయన తో పాటు పాఠశాల హెచ్‌ఎం మధుసూదన్‌రావు, ఉపాధ్యాయులు రమణరావు, క్రీడాశ్రీ పతాంబరెడ్డి, పీఈటీ కృష్ణ, శ్రీధర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు..'

పగిడ్యాల: మండలంలోని పీకే ప్రాగటూరు గ్రామంలో శుక్రవారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణ తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు ఉదయం 9గంటల్లోగా హాజరుకావాలని కోరారు.



శాతనకోటలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ జనార్దన్‌గౌడ్



కొత్తముచ్చుమర్రిలో బీపీ పరీక్ష చేయించుకొంటున్న తహసీల్దార్ భారతి



పెద్దగుమ్మడాపురంలో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మిడుతూరులో ఈసీజీ తీస్తున్న దృశ్యం



రేగడగూడూరులో రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పల్లెల్లో ప్రత్యేక వైద్యులతో పరీక్షలు

- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు
- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

పాములపాడు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పల్లెల్లోనే ప్రత్యేక వైద్యులచే వైద్య పరీక్షలు చేయిస్తున్నట్లు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ తెలిపారు. గురువారం మండలంలోని మద్దూరు గ్రామంలో సర్పంచు అఖ్తరున్నిసా జబ్బార్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉచిత మందుల పంపిణీ చేశారు. పౌష్టికాహార స్టాల్, బీపీ, రక్త పరీక్షలు, వైద్యులు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వృద్ధులతో ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగ క్షేమాల గురించి తెలుసుకున్నారు. 653 మందికి వైద్య సేవలందించగా 6 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్‌చేశారు. 123 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 10 మందిని శస్త్రచికిత్స కోసం రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తొగురు సరోజినీ వర్ధినియ, ఎంపీటీసీ బషీర్ అహమ్మద్, తహసీల్దార్ రత్నరాధిక, డాక్టర్ నాగలక్ష్మీదేవి, ఎంఈఓ బాలాజీనాయక్, కో ఆప్టెడ్ ముర్తుజావలి, జేసీఎస్ కన్వీనర్ రమణారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి జగనన్న భరోసా

నందికొట్కూరు రూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రతి పేదవాని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా కల్పిస్తున్నారని శాతనకోట సర్పంచ్ జనార్దన్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సంజన్న, పంచాయతీకార్యదర్శి చంద్రశేఖర్, రవీంద్ర వైద్యులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

720 మందికి వైద్యపరీక్షలు

పగిడ్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తుంది. గురువారం మండలంలోని కొత్తముచ్చుమర్రి సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 720 మందికి వైద్యులు పలురకాల వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, సర్పంచ్ రాధమ్మ, నందికొట్కూరు మార్కెట్‌యార్డు మాజీ వైస్ ఛైర్మన్ రమేష్‌నాయుడు ప్రారంభించారు. 10మందిని మెరుగైన చికిత్స కోసం కర్నూలు కార్పొరేట్ ఆసుపత్రులకు రెఫర్‌చేసినట్లు వైద్యాధికారి మోహన్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ భారతి, ఈఓపీఆర్డీ నాగేంద్రయ్య, ఎంపీటీసీ కళావతి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యం కోసమేఆరోగ్య సురక్ష

కొత్తపల్లి: పేదప్రజల ఆరోగ్యం కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సుగురు రవణమ్మ, డిప్యూటీ తహసీల్దార్ పెద్దన్న అన్నారు. గురువారం మండలంలోని పెద్దగుమ్మడాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 552 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి 15 మంది రోగులను మెరుగైన వైద్యం కోసం ఆరోగ్య శ్రీ పథకం వర్తించే కార్పొరేట్ వైద్యశాలలకు రెఫర్ చేశారు. ఇందులో భాగంగానే 145 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 15 మంది దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డిలు సర్పంచు నక్క విజయ్‌కుమార్‌తో కలసి వైద్యశిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో డాక్టర్లు జబీర్, సౌజన్య లక్ష్మీ, వినోద్‌కుమార్, విజేయంద్రవర్మ, దీపానాగవేణి, ఉప్పసర్పంచు బొల్లు శ్రీనివాసులు యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష మరుపురాని ఘట్టం

మిడుతూరు: ప్రజారోగ్య రంగంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఓ మరుపురాని ఘట్టమని జెడ్పీటీసీ పర్వత యుగంధర్ రెడ్డి అన్నారు. మండలంలోని మాసపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచు షెమ్షున్‌బీ, ఎంపీడీఓ జీఎన్‌ఎస్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శానవాజ్, ఎంపీటీసీ జయమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంగూరు జనార్దన్‌రెడ్డి, డాక్టర్లు శివకుమార్ గౌడ్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యం

వెలుగోడు: పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం రేగడగూడురు గ్రామంలో జేసీఎస్ మండల కన్వీనర్ దేశం తిరుపంరెడ్డితో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెల్త్ క్యాంపులో వైద్యాధికారులు వేణుగోపాల్, వంశీకష్ణ, సాయి ప్రదీప్, సోహేల్, ఆప్తాలమిక్ వేణుగోపాల్ పాల్గొని 461 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇందులో 31 కేసులు రెఫరల్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు నందిరెడ్డి గారి రామిరెడ్డి, కుశాయిస్వామిరెడ్డి, వీఆర్‌వో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమరాజ్యం సీఎం జగన్‌తోనే సాధ్యం

మహానంది:పేదల సంక్షేమం, సంక్షేమ రాజ్యం సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ సీనియర్ నేత శిల్పా భువనేశ్వరరెడ్డి అన్నారు. బండిఆత్మకూరు మండలం పార్నపల్లెలో గురువారం సర్పంచ్ షేక్ షబ్బీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. క్యాంపులో 732 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ రామలింగేశ్వరరెడ్డి, నాయకులు వెంకటరామిరెడ్డి, గోవిందరెడ్డి, భాస్కర్‌రెడ్డి,వెంకటకృష్ణుడు, ఉస్మాన్, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

వినూత్న పథకాలతో ప్రజామోదం



వడ్లరామాపురంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ శివశంకరరెడ్డి

ఆత్మకూరురూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వినూత్నమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ప్రజామోదం పొందుతున్నారని, అలాంటి వాటిలో జగనన్న ఆరోగ్య సురక్ష కూడా ఒకటని జెడ్పీటీసీ శివశంకరరెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలంలోని వడ్లరామాపురం గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్ కుమార్, సర్పంచ్ యేసు లక్ష్మమ్మ, ఎంపీటీసీ బాల వెంకటస్వామి, మండల కో – ఆప్షన్ సభ్యుడు మౌలాలి, ఏఎంసీ చైర్మన్ బాలస్వామి, నాయకులు శేషి రెడ్డి, రాజారెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పెషలిస్టు వైద్యులు రావడం సంతోషం



12 నెలల మా బాబు వెంకటసాయి గీతిక్ జ్వరం, జలుబుతో బాధపడుతున్నాడు. చిన్న పిల్లల వైద్య నిపుణులు వచ్చారని చెప్పడంతో చూపించేందుకు వచ్చాను. పిల్లలను పరీక్షించి ఉచితంగా మందులు ఇచ్చారు. నిపుణులైన డాక్టర్లు గ్రామాలకు వచ్చి వైద్య సేవలు అందించడం చాలా సంతోషకరమైన విషయం.

–రమాదేవి, మద్దూరు

పరీక్షించి మందులు ఇచ్చారు



బీపీ, షుగర్‌తో పాటు నడుముల నొప్పితో చాలా ఇబ్బంది పడుతున్నాను. వైద్య శిబిరంలో రక్త పరీక్ష, బీపీ చూసినారు. డాక్టరుకు చూపించి విషయం కనుక్కున్నాను. మందులు ఇచ్చారు. వృద్ధాప్యంలో ఇతర ప్రాంతాలకు వెళ్లి చూపించుకోలేని వారికి దొక మంచి అవకాశం.

– వడ్రా పిచ్చయ్య, మద్దూరు

మాబాబుకు చక్కటి వైద్యం చేశారు



దగ్గు, పడిశంతో మా బాబు చైతన్ ప్రిన్స్ బాధపడుతున్నాడు. ఈరోజు జగనన్న ఆరోగ్య సురక్షలో మాబాబును వైద్యులకు చూపించా. వారు పరీక్షించి మంచి మందులు ఉచితంగా ఇచ్చారు. సంతోషంగా ఉంది.

– సువర్ణమ్మ, వడ్లరామాపురం



పార్నపల్లెలో వృద్ధురాలికి అద్దాలు అందిస్తున్న శిల్పా భువనేశ్వరరెడ్డి, సర్పంచ్ షబ్బీర్ అహ్మద్

15 నుంచి నవరాత్రి ఉత్సవాలు

వెలుగోడు: మండల పరిధిలోని వేల్పనూరు అంకాల పరమేశ్వరి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఈనెల 15 నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి తెలిపారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని ప్రతి రోజు ఒక్కో అలంకరణలో పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు సాయంత్రం 5.30 గంటలకు సామూహిక ఉచిత కుంకుమార్చన, పూల సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే అమ్మవారి రోజువారి కార్యక్రమాల ఖర్చును ఆసక్తిగల దాతలు చెల్లించవచ్చన్నారు. మూలవిరాట్‌కు ఉదయం అమ్మవారి అలంకారం ఖర్చు రూ.4000, పూల సేవ పూజ సాయంత్రం ఉత్సవమూర్తికి అమ్మవారి అలంకారం ఖర్చు రూ. 3000గా నిర్ణయించామన్నారు. అమ్మవారికి మంచి పట్టు చీర సమర్పించన్నారు. అమ్మవారికి ప్రసాదం ఖర్చు రూ.2500 చెల్లించాలన్నారు. 24న మంగళ వారం దసరా పండుగ సందర్భంగా సాయంత్రం 4 గంటల నుంచి అమ్మవారికి తులాభారం, జమ్మి చెట్టు పూజ అలాగే మహావైభముగా అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9703373081, 9182750530, 9492393536, 9160334657, 9032143382 సంప్రదిచాలన్నారు.

వ్యక్తిపై కొడవలితో దాడి

ఆత్మకూరురూరల్: మండలంలోని ముష్టపల్లె గ్రామంలో బుధవారం రాత్రి పొద్దు పోయిన తరువాత దాయాది కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు గాయ పడ్డారు. ఇంటికి కిటికి పెట్టే విషయంలో అన్నదమ్ముల కుటుంబాలకు చెందిన వెంకటస్వామి,రవీంద్రల మధ్య మాటపట్టింపులు ఉన్నాయి.ఈ నేపథ్యంలో రవీంద్ర తమ్ముడు వరస అయ్యే స్వాములుపై కొడవలితో దాడి చేశాడు. దీంతో స్వాములుకు గాయాలయ్యాయి. ఇంతలో చుట్టు పక్కల వారు ఇరువురిని దూరం తీసుకు పోవడంతో ప్రాణాపాయం తప్పింది. విషయంపై ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

ప్రజాదరణ లేకే అసత్య ప్రచారాలు



ఎస్తుతం టీడీపీలో చేరిన వారు గతంలో బీజేపీలో చేరిన ఫొటో చూపుతున్న ఎంఏ.రజాక్

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలం నియోజకవర్గంలో టీడీపీ పార్టీకి ప్రజల నుంచి ఆదరణ లేకే ఆ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ.రజాక్ విమర్శించారు. గురువారం శ్రీశైలంలోని శిల్పా సేవా సదన్‌లో పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బుధవారం శ్రీశైలంలో ముదిరాజ్ (బీసీ)కులానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీలోకి చేరాయని ఆ పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్నారన్నారు. అయితే శ్రీశైలంలో 48 కుటుంబాలే ముదిరాజ్‌లు ఉన్నారని చెప్పారు. టీడీపీలో చేరింది ఐదు కుటుంబాలేనని, వారికి వైఎస్సార్ సీపీలో సభ్యత్వం లేదని, కనీసం తమ పార్టీలో కూడా వారు తిరగలేదని స్పష్టం చేశారు. గతంలో వారు బీజేపీ పార్టీలో చేరారని, ఆ వీడియోను మీడియా ముఖంగా చూపించారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాగరాజు మాట్లాడుతూ టీడీపీ పార్టీలోకి ఐదు కుటుంబాలు చేరినంత మాత్రనా కులస్తులందరూ చేరినట్లు టీడీపీ ప్రచారం చేసుకోవడం హస్యాస్పదంగా ఉందన్నారు. ప్రస్తుతం టీడీపీలో చేరిన ముదిరాజులు చాలా సార్లు ఇతర పార్టీలో చేరినారవాళ్లేనని విమర్శించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ జి.భరత్‌రెడ్డి, నాయకులు అన్నదానం మల్లికార్జున, అనిల్‌కుమార్‌రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తుకు మళ్లీ జగనే సీఎం కావాలి



మాట్లాడుతున్న శిల్పా భువనేశ్వర్‌రెడ్డి

వెలుగోడు: రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ నాయకుడు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం 'ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం ఒక అడుగు వేస్తే..ఆయన కుమారుడు వైఎస్ జగన్ నాలుగు అడుగులు వేస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి 2024లో మళ్లీ జగనన్నే సీఎంగా చేసుకునే బాధ్యత ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ జయపాల్, జేసీఎస్ కన్వీనర్ దేశం తిరుపంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, సయ్యద్ సులేమాన్, వంగాల నాగేశ్వరెడ్డి, ముంతల విజయభాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులతో పాఠశాల ఉపాధ్యాయులు

ఆత్మకూరు: విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నాగరాజు, దాత షబ్బీర్‌హుస్సేన్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం క్రీడాకారులకు క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దేవానందం, సీనియర్ క్రీడాకారులు ఎమ్‌ఎ రఫిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ జెండా ఆవిష్కరణ



జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి రామదాస్

వెలుగోడు: మోత్కూరు దళితవాడలో గురువారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ సంఘ జిల్లా నాయకుడు జి దేవసహాయం అధ్యక్షతన కేవీపీఎస్ జెండాను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామదాసు ఆవిష్కరించారు. రామదాస్ మాట్లాడుతూ.. 1989 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఆవిర్భవించిందన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు దళితుల కోసం పోరాడి ఎన్నో హక్కులు, చట్టాలను సాధించిందన్నారు. కార్యక్రమంలో పి బాలన్న, పి అశోక్, ఈ పకీరయ్య, జి శంకర్, ఈ దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం



ట్రస్ట్ సభ్యులతో చైర్‌పర్సన్ ఆసియామారూఫ్

ఆత్మకూరు: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ నిరుపేదలకు అండగా ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, కౌన్సిలర్లు విజయచౌదరి, ముర్తుజా అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల సమీపంలో ట్రస్ట్‌ను ప్రారంభించారు. పట్టణంలో నిరుపేదలు, పిల్లలు, అనాథలను ఆదుకుకోవాలని, ఈ ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాషా, ముర్తుజావలి, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో 15 నుంచి దసరా ఉత్సవాలు



ఆహ్వానపత్రికలు విడుదల చేస్తున్న ఈఓ, చైర్మన్, సభ్యులు

మహానంది: మహానందిలో ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మహానందిలో గురువారం రాత్రి దసరా నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. వేద పండితులు రవిశంకర అవధాని, ప్రధానార్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మ, అర్చకులు ముందుగా ఆహ్వానపత్రికలకు సంప్రోక్షణ, శాస్త్రోక్త పూజలు చేశారు. 15న శ్రీ శైలపుత్రి దుర్గ, 16న శ్రీ బ్రహ్మచారిణీ దుర్గ, 17న శ్రీ చంద్రఘంట దుర్గ, 18న శ్రీ కూష్మాండ దుర్గ, 19న శ్రీ స్కందమాత దుర్గ, 20న శ్రీ కాత్యాయినీ దుర్గ, 21న శ్రీ కాళరాత్రి దుర్గ, 22న శ్రీ మహాగౌరీ దుర్గ, 23న శ్రీ సిద్ధిధాత్రి దుర్గ అలంకారంలో శ్రీ కామేశ్వరీ అమ్మవారికి నిత్యం పూజలు, వాహనసేవలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ఓంకారం వెంకటేశ్వరుడు, ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణం, ట్రస్ట్‌బోర్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఓంకారంలో ..

బండిఆత్మకూరు మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన ఓంకారం క్షేత్రంలో ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈఓ ఎ.నాగప్రసాద్, చైర్మన్ అన్నెం విశ్వనాధరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆహ్వానపత్రికలు విడుదల చేశారు. 15న శ్రీ రాజరాజేశ్వరీదేవి, 16న శ్రీ అన్నపూర్ణదేవి, 17న శ్రీ మహాలక్ష్మీదేవి, 18న శ్రీ గాయత్రిదేవి, 19న శ్రీ లలితాదేవి, 20న శ్రీ సరస్వతిదేవి, 21న శ్రీ దుర్గాదేవి, 22న శ్రీ మహిషాసురమర్ధినిదేవి, 23న శ్రీ ఉమమహేశ్వరిదేవి అలంకారాలు ఉంటాయని చెప్పారు. 22వ తేదీన దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారికి గ్రామోత్సవం ఉంటుందన్నారు.

వైఎస్సార్ బీమా పేదలకు అండ

మహానంది: వైఎస్సార్ బీమా పేదలకు అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ నేత గజ్జ పెద్ద పక్కీరయ్య అన్నారు. గాజులపల్లె గ్రామానికి చెందిన మహబూబ్ బాషా అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం ఆయన తల్లి ఖాసీంబీకి రూ. పదివేలు వైఎస్సార్ బీమా తక్షణ సాయంగా అందించారు. వెల్ఫేర్ అసిస్టెంట్ లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి దారిదోపిడీ యత్నం

మహానంది: మహానంది నుంచి గాజులపల్లె వెళ్లే మార్గంలో భక్తుల వాహనాలే టార్గెట్‌గా చేసుకున్న దొంగలు మరోసారి చోరీలకు యత్నించారు. బుధవారం రాత్రి ఓ వాహనంలో తెలంగాణ భక్తులు తిరిగి వెళ్తుండగా ఇద్దరు దొంగలు ఎంసీ ఫారం సమీపంలోని కర్రెమ్మతల్లి సమీపంలోని ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనాన్ని అడ్డగించారు. అప్పటికే తెలుగుగంగ వద్ద నైట్‌బీట్‌లో ఉన్న ఎస్‌ఐ నాగేంద్ర ప్రసాద్, కానిస్టేబుళ్లు భక్తుల కేకలు విని అప్రమత్తమై సమయానికి అక్కడికి వెళ్లారు. ఎంసీ ఫారం యువకులు, పోలీసులు వెంటపడినా దొంగలు సమీపంలోని పొలాల్లోకి పరుగులు తీసి తప్పించుకుపోయారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



కె.వంశీవర్ధన్

శ్రీశైలంప్రాజెక్ట్: రాష్ట్రస్థాయి అండర్–17 వాలీబాల్ పోటీలకు శ్రీశైలం బీసీ గురుకుల విద్యార్థి ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ జవహర్ గురువారం తెలిపారు. మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కె.వంశీవర్ధన్ స్కూల్ గేమ్స్‌లో వివిధ స్థానాల్లో తలపడి రాష్ట్రస్థాయికి ఎన్నికైనట్లు చెప్పారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

ఆత్మకూరు: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఏపీటీఎఫ్ పోరాటాలు చేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హృదయరాజు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఏపీటీఎఫ్ పరిష్కరిస్తుందన్నారు. ఈ నెల 29 న నిర్వహిస్తున్న మహాధర్నా పోస్టర్లను విడుదల చేశారు. కృష్ణుడు, ఉమర్, ఆరీఫ్ బాష, రామాంజినేయులు, విధుభూషణ్ పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో ..



ఎండోమెంట్ రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల్‌వెలవెన్‌కు ఆహ్వానం పలుకుతున్న ఈఓ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలశ్రీభ్రమరాంబామల్లికార్జున స్వామివార్లను గురువారం ఏపీ ఎండోమెంట్ రెవెన్యూ స్పెషల్‌చీఫ్ సెక్రటరీ ఆర్ కరికాల్‌వెలవెన్ దర్శించుకున్నారు. వీరికి ప్రధానాలయ రాజగోపురం వద్ద ఈఓ డి.పెద్దిరాజు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అనంతరం వీరు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చకవేదపండితులు ఆశీర్వచనాలు పలుకగా, ఈఓ స్వామివార్ల శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు.